रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది



| | | | | |
|---|---|---|---|---|
| सं. ३<br>No. 3<br>సంఖ్య 3 | नई दिल्ली<br>New Delhi<br>న్యూఢిల్లీ | सोमवार<br>Monday<br>సోమవారము | २५ जून, २००१ / आषाड, १९२३ शक<br>25th June, 2001 / Ashada, 1923 Saka<br>25 జూన్, 2001 / ఆషాఢ, 1923 శక | खंड १२<br>Vol. 12<br>సంపుటము. 12 |



## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 15th December, 2000 / 4-5 Margashira, 1922 Saka*

The translation in Telugu of the following namely :-

(1) The Excise (Spritis) Act, 1863 (Act No. 16 of 1863); (2) The Arya Marriages Validation Act, 1937 (Act No. 19 of 1937); (3) The Official Languages Act, 1963 (Act No. 19 of 1963); (4) The Muslim Personal Law (Shariat) Application Act, 1937 (Act No. 26 of 1937); (5) The Unclaimed Deposits Act, 1866 (Act No. 25 of 1866); (6) The Indian Matrimonial Causes (War Marriages) Act, 1948 (Act No. 40 of 1948); (7) The Converts Marriage Dissolution Act, 1866 (Act No. 21 of 1866); (8) The Hyderabad Export Duties (Validation) Act, 1955 (Act No. 20 of 1955); (9) The forfeited Deposits Act, 1850 (Act No. 25 of 1850); (10) The Anand Marriage Act, 1909 (Act No. 7 of 1909); (11) The Kazis Act, 1880 (Act No. 12 of 1880); (12) The Cutchi Memons Act, 1938 (Act No. 10 of 1938) and (13) The Mussalman Wakf validation Act, 1913 (Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

(Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 15 డిసెంబరు, 2000 / 4-5 మార్గశిర, 1922 శక*

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది ఎక్సైజ్ (స్పిరిట్స్) యాక్టు, 1863 (1863లోని 16వ చట్టము); (2) ది ఆర్య మ్యారేజెస్ వ్యాలిడేషన్ యాక్టు, 1937 (1937లోని 19వ చట్టము); (3) ది అఫీషియల్ ల్యాంగ్వేజెస్ యాక్టు, 1963 (1963లోని 19వ చట్టము); (4) ది ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్టు, 1937 (1937లోని 26వ చట్టము); (5) ది అన్‌క్లెయిండ్ డిపాజిట్స్ యాక్టు, 1866 (1866లోని 25వ చట్టము); (6) ది ఇండియన్ మ్యాట్రిమోనియల్ కాజెస్ (వార్ మ్యారేజెస్) యాక్టు, 1948 (1948లోని 40వ చట్టము); (7) ది కన్వర్ట్స్ మ్యారేజ్ డిసొల్యూషన్ యాక్టు, 1866 (1866లోని 21వ చట్టము); (8) ది హైదరాబాదు ఎక్స్‌పోర్ట్ డ్యూటీస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1955 (1955లోని 20వ చట్టము); (9) ది పోర్‌ఫిటెడ్ డిపాజిట్స్ యాక్టు, 1850 (1850లోని 25వ చట్టము); (10) ది ఆనంద్ మ్యారేజ్ యాక్టు, 1909 (1909లోని 7వ చట్టము); (11) ది కాజీస్ యాక్టు, 1880 (1880లోని 12వ చట్టము); (12) ది కథిమెమన్స్ యాక్టు, 1938 (1938లోని 10వ చట్టము) మరియు (13) ది ముసల్మాన్ వక్ఫ్ వ్యాలిడేషన్ యాక్టు, 1913 (1913లోని 6వ చట్టము) యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# హైదరాబాదు ఎగుమతి సుంకముల (శాసనమాన్యమొనర్చు) చట్టము, 1955

## (1955 లోని 20వ చట్టము)

(6 మే, 1955)

హైదరాబాదు రాజ్యము నుండి చేయబడిన సరుకుల ఎగుమతిపై కొన్ని సుంకముల విధింపును మరియు వాటి వసూలును శాసనమాన్యమొనర్చుటకైన చట్టము

సంవిధాన ప్రారంభమునకు పూర్వము హైదరాబాదు రాజ్యము నుండి ఇతర రాజ్యములకు చేయబడిన కొన్ని సరుకుల ఎగుమతిపై ఆ రాజ్యము, ఫీజుగాగాని, సర్ఛార్జీలుగా గాని సుంకములు విధించుచుండినందు వలనను:

మరియు సదరు సుంకములు సంవిధాన ప్రారంభమునకు తరువాత కూడ కొంత కాలముపాటు విధించబడుచు, వసూలు చేయబడుచుండినందు వలనను;

మరియు సదరు సుంకముల విధింపు మరియు వసూలు యొక్క శాసన మాన్యతను గురించి సందేహములు ఉత్పన్నమైనందువలనను;

మరియు సదరు సుంకముల విధింపును మరియు వాటి వసూలును శాసన మాన్యమొనర్చుట ప్రజాహితము దృష్ట్యా ఉపయుక్తమైనందువలనను;

భారత గణరాజ్యము యొక్క ఆరవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. ఈ చట్టమును హైదరాబాదు ఎగుమతి సుంకముల (శాసనమాన్య మొనర్చు) చట్టము, 1955 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము.

2. (1) ఏదైన శాసనములో లేక ఏదేని న్యాయస్థానము యొక్క ఏదేని తీర్పు, డిక్రీ, లేక ఉత్తరువులో ఏమియున్నప్పటికిని, ఉపపరిచ్ఛేదము (2)లో నిర్వచింపబడినట్టి ఏదైన అధిసూచనలో పేర్కొనబడియుండి హైదరాబాదు రాజ్యము నుండి ఇతర రాజ్యములకు చేయబడిన సరుకుల ఎగుమతి విషయములో అట్టి అధిసూచన క్రింద ఫీజుగాగాని సర్ఛార్జిగాగాని-- హైదరాబాదు నుండి చేయబడిన సరుకుల ఎగుమతిపై కొన్ని సుంకములను శాసనమాన్య మొనర్చుట.

(ఎ) 1945 ఫిబ్రవరి 4వ తేదీకి మరియు సంవిధాన ప్రారంభమునకు మధ్య కాలావధిలో; మరియు

(బి) సంవిధాన ప్రారంభమునకు మరియు 1954 సెప్టెంబరు 30వ తేదీకి మధ్య కాలావధిలో;

విధించబడి వసూలు చేయబడిన లేక విధించబడి వసూలు చేయబడినట్లు తాత్పర్యితమైన సుంకములన్నియు సకల ప్రయోజనముల కొరకు శాసనము ననుసరించియున్నట్లును మరియు ఎల్లప్పుడును శాసనము ననుసరించి విధించబడి, వసూలు చేయబడినవిగాను భావించబడవలెను; మరియు

(i) అట్లు చెల్లించబడిన ఏవైన సుంకములను వాపసు పొందుటకు ఏ న్యాయస్థానములో ఎట్టి దావాగాని ఇతర చర్యగాని తేబడరాదు లేక కొనసాగించ బడరాదు; మరియు

(ii) అట్లు చెల్లించబడిన ఏవైన సుంకములను వాపసు చేయవలెనని ఆదేశించు ఏ డిక్రీనిగాని ఉత్తరువునుగాని న్యాయస్థానమేదియు అమలుజరుపరాదు.

(2) ఈ పరిచ్ఛేదములో,-

(ఎ) "అధిసూచన" అనగా హైదరాబాదు డిఫెన్సు రెగ్యులేషను, 1348 ఫసలీ క్రింద చేయబడిన హైదరాబాదు డిఫెన్సు రూల్సు 1348 ఫసలీ ద్వారా ఒసగ బడిన అధికారములను వినియోగించుచు లేక వినియోగించినట్లు తాత్పర్యితమగునట్లు జారీ చేయబడిన అధిసూచన అని అర్థము;

(బి) సంవిధాన ప్రారంభమునకు పూర్వపు కాలమునకు సంబంధించి "హైదరాబాదు రాజ్యము" అనగా ఇండియాలోని ఆ పేరుగల తత్‌స్థానీయ రాజ్యము అని అర్థము.